వేదికపై ఆసీనులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, అమర్‌నాథ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు



మురిపిస్తూ..

వరాల జల్లు కురిపిస్తూ!

అదే ఉత్సాహం.. అడుగడుగునా నీరాజనం.. ఊరంతా జన ప్రభంజనం.. ప్రియతమ నేతను చూసి మురిసిన జనం.. నేతన్నకు అభయహస్తం.. రాజులేలిన వెంకటగిరిపై వరాల వర్షం.. ఇదీ.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంకటగిరి పర్యటనలో కనిపించిన దృశ్యం.. నేతన్న నేస్తం ఐదో విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఉదయం నుంచే వెంకటగిరి పట్టణం జనంతో కిక్కిరిసిపోయింది. విశ్వోదయ కళాశాల నుంచి సభా ప్రాంగణం వరకు జై..జగన్.. జైజై..జగన్.. సీఎం జిందాబాద్ నినాదాలతో హోరెత్తింది. సీఎం ప్రసంగం కార్యకర్తలు, నేతలు, అక్కచెల్లెమ్మల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

- అట్టహాసంగా వైఎస్సార్ నేతన్న నేస్తం
- వెంకటగిరిపై సీఎం జగనన్న వరాల వర్షం
- ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్లు
- వెంకటగిరి రూరల్‌కు రూ.20 కోట్లు
- జీజీఎంపీకి రూ.50 లక్షల చొప్పన మంజూరు
- బీసీ భవన్‌కు గ్రీన్ సిగ్నల్
- ప్రియతమ నేతను చూసి ఉప్పొంగిన జనం



నేతకార్మికుడితో కలిసి మగ్గంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్షాల జల్లు కురిపించారు. వైఎస్సార్ నేతన్న నేస్తం ఐదో విడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెంకటగిరికి విచ్చేసిన ఆయనకు స్థానిక సమస్యలపై స్పందించారు. తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలకు ఆయన సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని డక్కిలి మండలం, ఆల్తూరుపాడు రిజర్వాయర్‌ను పూర్తిచేసేందుకు రూ.553 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, కలువాయి, రాపూరు మండలాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు రూ.20 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. రూరల్ మండలాల్లో ఇరిగేషన్ చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల కోసం ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షల చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించారు. వెంకటగిరిలో బీసీ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మతల్లి జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు.

మాజీ సీఎం నేదురుమల్లి విగ్రహావిష్కరణ

స్థానిక త్రిభువని సెంటర్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సతీమణి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, స్థానిక రాజా కుటుంబీకులు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణయాచేంద్రని ఆప్యాయంగా పలకరించారు. జనార్దన్‌రెడ్డి తనయుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకన్నారు. అనంతరం హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నియోజకవర్గంలోని మండలస్థాయి నాయకుల వీడ్కోలు పలికారు. తర్వాత సీఎం హెలీకాప్టర్‌లో రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు



నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి విగ్రహావిష్కరణ



జనంతో పోటెత్తిన సభాప్రాంగణం

జనజాతర

వెంకటగిరి పట్టణం జనంతో కిక్కిరిసింది. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 10.15 గంటలకు వెంకటగిరికి చేరుకోగా.. ఆయనకు తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, అమర్‌నాథ్, తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మేరుగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు, ఆత్మకూరు ఎమ్మెల్యేలు వరప్రసాద్‌రావు, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కే.ఆదిమూలం, మేకపాటి విక్రమ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, చిత్తూరు, నెల్లూరు జెడ్పీ చైర్మన్లు జీ.శ్రీనివాసులు, ఆనం అరుణమ్మ, ఆనం జయకుమార్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. స్థానిక విశ్వోదయ కళాశాల హెలీపాడ్ ప్రాంతం నుంచి సీఎం వైఎస్సార్‌నేతన్న నేస్తం సభాప్రాంగణం వరకు ప్రత్యేక బస్సులో రోడ్‌షో నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా ప్రజలు ఎదురునిలబడి ప్రియతమ నేతను చూసి జై జగన్.. జైజై జగన్ నినాదాలు మిన్నంటించారు. సీఎం..జిందాబాద్ అంటూ కేరింతలు కొట్టారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సభాప్రాంగణం వద్ద చేనేతలతో మమేకమయ్యారు. చేనేతలతో కలిసి ఫొటోషూట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన సభలో ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా కనిపించారు. చేనేతల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి అవార్డు సాధించిన వెంకటగిరీయులు కూనా మల్లికార్జున్, బోగా రాము, చీరాలరెడ్డి, గౌరబత్తిన రమణయ్య, సజ్జా వీరయ్యను సీఎం ఆప్యాయంగా సత్కరించారు. రాజాకుటుంబీకులు డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్రలు సీఎంకు జ్ఞాపికను బహూకరించారు. పలువురు చేనేత సంఘాల నాయకులు నూలు, పట్టు మిశ్రమంతో తయారుచేసిన దండలు వేసి సీఎంను సత్కరించారు.



సీఎంకు జ్ఞాపిక అందజేస్తున్న నేతలు, చిత్రంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ముఖ్యమంత్రికి స్వాగతం, వీడ్కోలు

రేణిగుంట: తిరుపతి జిల్లా వెంకటగిరిలో 'నేతన్న నేస్తం' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం 9.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ముఖ్యమంత్రి చేరుకోగా.. ఆయన వెంట ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వచ్చారు. సీఎంకు విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వాగతం పలికారు.

సాదర వీడ్కోలు

వెంకటగిరి పర్యటన అనంతరం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకరరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, అధికారులు సాదర వీడ్కోలు పలికారు.



నేతన్నలతో ముఖ్యమంత్రి



మామా మామా.. జగన్ మామ నీకు వందనం



బంగారు కొండవయ్యా.. జగన్ మామయ్యా! సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అభివాదం చేస్తున్న విద్యార్థులు

మగ్గాన్ని ఆధునీకరించుకున్నా



15 ఏళ్లుగా చేనేత వృత్తిలో ఉన్నా.. నేతన్న నేస్తం డబ్బులతో గుంతలో ఉన్న మగ్గాన్ని స్టాండ్ మగ్గంగా మార్చుకోవడమే కాకుండా విద్యుత్ మోటారుతో ఆధునీకరించుకున్నా. నాకు నేతన్న నేస్తం పథకమే కాకుండా అమ్మఒడి, ఆసరా పథకాలు కూడా అందుతున్నాయి.

– ఎస్.మణెమ్మ, చేనేత కార్మికురాలు, వెంకటగిరి

వెంకటగిరికి పండుగ



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో వెంకటగిరికి పండుగ వచ్చింది. నేతన్ననేస్తం నిధులు ప్రతి ఏటా అందుతున్నాయి. మాకు డబ్బులు వేయడమే కాకుండా వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం వెంకటగిరీయులందరిలో సంతోషం నింపింది.

– పిచ్చుక సుబ్రమణ్యం, చేనేత కార్మికుడు, వెంకటగిరి

ఆ రోజులు పోయాయి



గతంలో చేనేత పనులు చేసుకోవాలంటే నూలు, పట్టు వంటి ముడిసరుకులు కొనుగోలు చేయాలంటే మాస్టర్ వీవర్ల వద్ద అప్పులు చేయడమో, లేక కూలికి నేయడమో చేస్తుండేవాళ్లం. నాలుగేళ్ల నుంచి నేతన్ననేస్తం డబ్బులు పడుతుండడంతో సొంతంగా నూలు, పట్టు, జరీ వంటి ముడిసరుకులు కొనుగోలు చేసుకుంటున్నాం. వడ్డీల భారం తగ్గింది. చీరలను మంచి ధరలకు అమ్ముకోగలుగుతున్నాం.

– జింకా వెంకటలక్ష్మి, చేనేత కార్మికురాలు, బొప్పాపురం సాలె కాలనీ, వెంకటగిరి



Happy Birthday
మంజుల రెడ్డి
ధనుష్ రెడ్డి
శ్రీ కె.రామచంద్రా రెడ్డి గారు
సర్పంచ్, తిరుచానూరు
మాకు అత్యంత ఆత్మీయులు, ప్రతిక్షణం
నా శ్రేయస్సుకోరే మా అన్న శ్రీ రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
ఎస్.సురేష్‌రెడ్డి (Suri)
సర్పంచ్, ముండ్లపూడి

క్లుప్తంగా

2న ముక్కంటి హుండీ లెక్కింపు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని హుండీల కానుకలను ఆగస్టు 2వతేదీ లెక్కించనున్నట్లు దేవస్థానం ఈవో సాగర్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద హుండీల కానుకలను కూడా లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.

నేడు గడప గడపకు..

సత్యవేడు: మండల కేంద్రంలోని సచివాలయం-3 పరిధిలో రెండో విడత శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండల అధికారులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హెచ్‌ఎం బాధ్యతల స్వీకారం


లలిత

సత్యవేడు: సత్యవేడు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె. లలిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. ఈసందర్భం మాట్లాడుతూ విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు.

సమగ్ర ఓటరు సర్వే ప్రారంభం


సర్వే చేస్తున్న బీఎల్‌ఓ ప్రసాద్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం బీఎల్‌ఓలు సమగ్ర ఓటరు సర్వేను ప్రారంభించినట్లు తహసీల్దారు భార్గవి తెలిపారు. బీఎల్‌ఓలు తమ పరిధిలోని జాబితాలోని ఓటరు ఇంటింటికి వెళ్లి డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓట్ల గుర్తింపు, 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కుకు దరఖాస్తు చేయించడం, చనిపోయిన వారి పేర్లు తొలగిస్తారని పేర్కొన్నారు. డోర్ నంబర్లు లేకుండా ఉన్నా, ఒకే డోర్ నంబరుపై పదుల సంఖ్యలో ఓటర్లు ఉన్నా పరిశీలిస్తారని తెలిపారు. పేర్లు, నియోజనవర్గాలు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, ఫొటో గుర్తింపు కార్డుల్లో మార్పులు, చేర్పులు చేస్తారని పేర్కొన్నారు.

రచయిత బాలరాజుకు సన్మానం


బాలరాజును సన్మానిస్తున్న సురేష్

ఏర్పేడు: మండలంలోని పరమాలపల్లెకు చెందిన జానపద గేయ రచయిత బాలరాజును చిత్తూరు జిల్లా సురేష్ ఎంటర్ ప్రైజెస్ అధినేత, రచయిత సురేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. మంచి జానపద పాటలు రచించి, ఆలపించి, వాటిని యూట్యూబ్‌లో పెడుతున్న ఆయనను శుక్రవారం చిత్తూరులో శాలువలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జానపద గేయ రచయిత జయరాం పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ వినియోగంపై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లను డ్రమ్ సీడర్‌తో నాటాలని మండల వ్యవసాయాధికారి భారతి తెలిపారు. ఆమె శుక్రవారం గాజులపెళ్లూరు ఆర్‌బీకే వద్ద రైతులకు డ్రమ్ సీడర్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు ఆమె మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌తో వరి నాట్లు వేస్తే పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. కూలీల బెడద ఉండదని, నీరు ఆదా అవుతుందని తెలిపారు. డ్రమ్ సీడర్‌ను ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేస్తోందని, ఈ అవకావాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ జిల్లా కమిటీ

తిరుపతి కల్చరల్: ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా వి.పవన్, ప్రధాన కార్యదర్శిగా పీవీ.సుబ్బారెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శిగా ధరణికుమార్, ఆర్థిక కార్యదర్శిగా ఎన్.హేమంత్, ఉపాధ్యక్షులుగా సునీల్‌కుమార్, శ్రీహరి, శివ, యుగంధర్‌రెడ్డి, శివప్రసాద్, సురేష్, సలీమ్, పవన్‌కుమార్ రాజు, ప్రేమ్‌కుమార్, నాగరాజు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రఘువర్మ, నాగరాజు, విజయలక్ష్మి, వెంకటేష్, వెంకటేశ్వర్లు, అంకయ్య, ప్రభాకర్, విజయ్‌కుమార్, ముత్తువేలు, జయప్రకాష్, వెంకటయ్య, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా జి.రేఖ, ప్రధాన కార్యదర్శిగా మంజును నియమించినట్టు తెలిపారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన


శ్రీకాళహస్తి 13వ వార్డులో ధ్రువపత్రాల అందజేత



శ్రీకాళహస్తి : నారాయణపురంలో సర్టిఫికెట్ల అందజేత, ఏర్పేడు : బండారుపల్లెలో..


తొట్టంబేడు: చియ్యవరంలో సర్టిఫికెట్ల పంపిణీ


వరదయ్యపాళెం సంతవేలూరులో సర్టిఫికెట్లు అందుకున్న వారితో ప్రజాప్రతినిధులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. దరఖాస్తుదారులకు అక్కడికక్కడే సర్టిఫికెట్లు అందిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 13వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 735 మంది మంది వివిధ దరఖాస్తులు చేసుకోగా, అందులో 702 మందికి ధృవపత్రాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల కన్వీనర్ తిరకాల మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌ఐ రవికాంత్, అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్ రమేష్, ఖలీల్‌బాషా, వినుత తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం నారాయణపురంలో కూడా జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, బియ్యపు గోవింద్‌రెడ్డి, పసల కృష్ణయ్య, గోపీగౌడ్, సర్పంచ్ పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఏర్పేడు: మండలంలోని బండారుపల్లె, ముసలిపేడు గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. బండారుపల్లెలో 843, ముసలిపేడులో 746 సర్టిఫికెట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ జీవిత, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, ఏఓ షణ్ముగం, మహిళలు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష

నారాయణవనం: నారాయణవనం-3 సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గుణశేఖర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు సచివాలయంలో ప్రారంభమయ్యే శిబిరంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొంటారని, ప్రజలు సమస్యల వినతులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలో జగనన్న సురక్షతో అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తొట్టంబేడు ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చియ్యవరం, కాసరం సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. చియ్యవరంలో 510, కాసారంలో 602 సర్టిఫికెట్లు అందజేశారు. మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం

వరదయ్యపాళెం: మండలంలోని సంతవేలూరులో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష లో వివిధ ధృవ పత్రాల కోసం 714 మంది దరఖాస్తు చేసుకోగా 620 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మండల జేసీఎస్ కన్వీనర్ చిన్నా మాట్లాడుతూ అర్హత ఉండి పథకాలు అందని వారు ఇంకా ఎవరైనా ఉంటే జగనన్న సురక్ష సదస్సులో అర్జీలు ఇస్తే పరిశీలించి లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. ఎంపీడీఓ సుబ్రమణ్యంరాజు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఎంఎల్‌ఓ ప్రసాద్, సర్పంచులు నందయ్య (సంతవేలూరు), చంద్రయ్య (కువ్వాకొల్లి), ఎంపీటీసీ సభ్యుడు మణి, ఆయకట్టు సంఘం చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కదూరులో ..

మండలంలోని కదూరు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష నిర్వహిం చనున్నట్లు ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు తెలిపారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.

ఆండాళ్ మాతా పాహిమాం..


తిరుచ్చిపై విహరిస్తున్న ఆండాళ్ అమ్మవారు

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం విశేష పూజలు జరిగాయి. సాయంత్రం తిరుచ్చి వాహనంపై శ్రీఆండాల్ అమ్మవారు గ్రామ వీధుల్లో విహరించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఉదయం 7 గంటలకు శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామికి, 8గంటలకు శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవార అభిషేకాలను నిర్వహించారు. ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాల సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి అభిషేక పూజలు, అలంకరణలు చేశారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై ఆండాళ్ అమ్మవారు పురవీధుల్లో విహరించారు. భక్తుల నుంచి హారతులు అందుకుని ఆలయానికి చేరుకున్న ఆండాళ్ అమ్మవారికి ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆర్జితం అధికారి భరత్, జమేదార్ రాజశేఖర్ పర్యవేక్షించారు. ఉత్సవాలలో చివరి రోజైన శనివారం సాయంత్రం ఆండాళ్ అమ్మవారు కల్యాణ వెంకన్నతో తిరుచ్చి వాహనంపై గ్రామోత్సవంలో దర్శనమిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్య తెలిపారు.

నేడు, రేపు పీడీఎస్‌యూ శిక్షణ

శ్రీకాళహస్తి: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కడప నగరంలో ఈనెల 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు, జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి ముబసీర్ కోరారు. శుక్రవారం సంస్థ కార్యాలయం వద్ద శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యను భ్రష్టు పట్టించిందన్నారు. శాస్త్రీయ, చారిత్రక పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయ భావాలను విద్యార్థుల మెదళ్లలోకి చొప్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పీడీఎస్‌యూ నాయకులు ప్రశాంత్, గురవయ్య పాల్గొన్నారు.

నేడు దేవనర్తకి నాటక ప్రదర్శన

రేణిగుంట: పురాతన కళల ప్రోత్సాహంలో భాగంగా మండలంలోని గాజులమండ్యంలో శనివారం రాత్రి శ్రీ వివేకానంద నాట్య మండలి ఆధ్వర్యంలో దేవనర్తకి నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ జువ్వల ధనంజయ రెడ్డి తెలిపారు. గాజులమండ్యానికి చెందిన రంగస్థల నటుడు, హాస్యబ్రహ్మ పూడి కేశవులు రెడ్డి, అపర్ణ, రమణశ్రీ వంటి రంగస్థల నటులు నాటకంలో ప్రధాన పాత్రలు పోషిస్తారని పేర్కొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ


కిట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సత్యవేడు: మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెమిస్టర్-2 రెండో విడత జగనన్న విద్యా కానుకలో భాగంగా 12,580 పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ కె.రవి తెలిపారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయం నుంచి 56 పాఠశాలలకు ఎండీయూ వాహనాలు ద్వారా పుస్తకాలను అందజేశారు. ఎమ్మార్సీలోని పుస్తకాలను ఎంపీడీఓ కె. చంద్రశేఖర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాడు-నేడులో పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా మారాయని, విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. విద్యా కానుక కింద 4,870 మంది విద్యార్థులకు పుస్తకాలు, మూడు జతల యూనిఫాం, బ్యాగు, డిక్షనరీ, షూ, బెల్టు అందించినట్లు ఎంఈఓ తెలిపారు.

నాణ్యతగా మధ్యాహ్న భోజనం


సరుకులు పరిశీలిస్తున్న ఎంఈఓ రవీంద్రనాథ్

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కింద నాణ్యమైన మధ్యాహ్నభోజనం విద్యార్థులకు పెట్టాలని, వంట నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే తొలగిస్తామని మండల విద్యాశాఖాధికారులు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం తెలిపారు. వారు శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. భోజన పదార్థాల రుచి చూసి, వంట నూనె, సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్‌ఎం రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మరాజస్వామి తిరునాళ్లు ప్రారంభం


ధ్వజారోహణం చేస్తున్న అర్చకులు

పిచ్చాటూరు: పిచ్చాటూరులోని శ్రీధర్మరాజస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో తిరునాళ్ల ప్రారంభమయ్యాయి. ఆలయంలో శ్రీకృష్ణుడు, ద్రౌపదీ అమ్మవారి సమేత పాండవుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి పూజలు చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా ధ్వజా రోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి మాట్లాడుతూ పది రోజుల పాటు తిరునాళ్లు జరుగుతాయని తెలిపారు. రోజూ ఉదయం, సాయంత్రం వివిధ వాహనాలపై స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. తిరునాళ్ల సందర్భంగా పట్టణంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణలు, స్వామి, అమ్మవార్ల విద్యుద్దీపాల కటౌట్‌లు ఆకట్టుకుంటున్నాయి. పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఏర్పాట్లను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పర్యవేక్షిస్తున్నారు.

పాము కాటుకు బాలుడు మృతి

కేవీబీపురం: మండలంలో పాముకాటుకు గురై 11ఏళ్ల బాలుడు మృత్యువాత పడ్డాడు. తల్లిదండ్రుల కథనం మేరకు మండలంలోని కొట్టాల మిట్ట గిరిజనకాలనీకి చెందిన రంగయ్య కుమారుడు సురేష్(11) గురువారం రాత్రి ఇంటి వద్ద పాముకాటుకు గురయ్యాడు. బాలుడు కేకలు వేయడంతో తల్లిదండ్రులు వచ్చి చూడగా, కాటు వేసింది నాగుపాముగా నిర్ధారించారు. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున మృతి చెందాడు. బాలుడు స్థానిక కేవీబీపురం పాఠశాలలో 4వ తరగతి చదవుతున్నాడు. ఆ బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

తిరుచ్చిపై పద్మావతి అమ్మవారి అనుగ్రహం


తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారి దేవేరి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై ఊరేగుతూ భక్తులకు అనుగ్రహించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కై ంకర్యాలు చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తులను శ్రీకష్ణ ముఖ మండపం వద్ద కొలువు దీర్చి కల్యాణోత్సవం చేశారు. సాయంత్రం అమ్మవారికి ఆలయ అలంకరణ మండపంలో ఊంజల్ సేవ చేపట్టారు. అనంతరం శ్రీవారి దేవేరి తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కటాక్షించారు. డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్లు మధు, శేషగిరి, ఏవీఎస్‌వో శైలేంద్రబాబు, వాహన ఇన్‌స్పెక్టర్ సుభాస్కర్ నాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం


సీఎంను కలిసిన వైఎస్సార్ సీపీ రేణిగుంట ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి, ఆకర్ష్‌రెడ్డి


సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న తారకరామా నగర్ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి

రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో శుక్రవారం మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ముఖ్యమంత్రి ఆమెను ఆప్యాయంగా పలకరించి, దీవెనలు అందించారు. ఆమె వెంట ఓడూరు గిరిధర్‌రెడ్డి ఉన్నారు. అలాగే వీడ్కోలు సమయంలో ఆమెతోపాటు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి పాల్గొన్నారు. వెంకటగిరి హెలిప్యాడ్ వద్ద సీఎంను కలసి తారకరామానగర్ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి (ఎంఎస్‌ఆర్) పుష్పగుచ్ఛాన్ని అందించారు.

ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి


కల్యాణ వెంకన్న ఆలయంలో సిబ్బందికి సూచనలిస్తున్న జేఈఓ వీరబ్రహ్మం

నారాయణవనం: తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో ఆధ్యాత్మిక చింతనను పెంచే విధంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యర్థాలను, అనవసరమైన నిర్మాణాలను తొలగించాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆదేశించారు. శుక్రవారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో కలిసి శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి, అవనాక్షమ్మ ఆలయాలను, శ్రీవారి పుష్కరిణీని సందర్శించారు. వ్యర్థాలతో నిండిపోయిన ఏకాదశి మండపాన్ని పరిశీలించిన ఆయన ఆలయాల్లో నిరుపయోగ వస్తువులను, స్క్రాప్‌ను ఎప్పటికప్పుడు తిరుపతిలోని టీటీడీ డిపోకు తరలించాలని అన్నారు. ఏఆర్ పోలీసులకు మరో చోట వసతిని కల్పించి, టూరిజం అరైవల్ కేంద్రలోని రెండు అంతస్తుల్లో భక్తుల విశ్రాంతికి, శనివారం అన్నదాన కార్యక్రమానికి వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంకన్న ఆలయం వద్ద ఉపయోగంలో లేని చెప్పులను భద్రపరచే గదిని తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆలయంలో పనిచేసే పరిచారకులు విశ్రాంతి తీసుకోవడానికి టీటీడీ పాత క్వార్టర్స్ స్థలంలో నిర్మిస్తున్న భవనంలో గదులను కేటాయిస్తున్నట్లు వీరబ్రహ్మం అన్నారు. ఆలయాల్లో వార, పక్ష, మాస, వార్షిక ఉత్సవాలకు ఉభదారులను భాగస్వామ్యం చేయిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి శనివారం టీటీడీ ఆలయాల్లో అమలు చేస్తున్న అన్నదాన కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలన్నారు. దేవస్థానం ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా చూడాలని తెలిపారు. టీటీడీ ఎఫ్ఎస్‌సీవో బాలాజీ, ట్రాన్స్‌ఫోర్ట్ జీఎం శేషారెడ్డి, ఇంజినీరింగ్ ఈఈ మనోహర్, స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో శుద్ధానందగిరిస్వామి


ఆలయంలో శుద్ధానందగిరిస్వామి

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం పూరీకి చెందిన ఆశ్రమ పీఠాధిపతి శుద్ధానందగిరిస్వామి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



విశేషాలంకరణలో అంకాళ పరమేశ్వరి, కుంకుమార్చన పూజల్లో మహిళలు

ఏర్పేడు: మండలంలోని వికృతమాలలోని శ్రీఅంకాళ పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వైభవంగా కుంకమార్చన జరిగింది. 18వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో రెండు రోజులుగా అమ్మవారి కొలువు నిర్వహిస్తున్నారు. ఉదయాన్నే అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు చేసి, విశేషాలంకరణ చేశారు. ఆలయంలో ఓసూరమ్మ, అంకాళమ్మ ముగ్గులు వేసి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహిళలు సాయంత్రం కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

ఘనంగా మణిద్వీప పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


శ్రీకాళహస్తి: పట్టణంలోని బజారువీధిలో వెలసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారంమణిద్వీప పూజలు వైభవంగా నిర్వహించారు. అధిక శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంరించారు. తదుపరి అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలు సమ ర్పించారు. మహిళా భక్తులు మణిద్వీప వర్ణన పూజను తొమ్మిది రకాల పూలు, గాజులతో ఘనంగా నిర్వహించారు. సుమారు 80మంది మహిళా భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పాలకమండలి, వాసవి మహిళామండలి, వాసవి సేవకులు, వాసవి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ జీర్ణోద్ధరణ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఊరందూరులో ఉన్న శ్రీనీలకంఠేశ్వస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులను శుక్రవారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆలయానికి కుంభాభిషేకం చేసి 30 సంవత్సరాలు అయ్యిందని తెలిపారు. పాలకమండలి తీర్మానం మేరకు మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆలయ జీర్ణోద్ధరణ, ఆధునీకీకరణ పనులకు రూ.40లక్షలు మంజూరు చేయించారన్నారు. పనులు మందకొడిగా సాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల లోపు పనులు పూర్తి కావాలని ఆదేశించారు. దేవస్థానం అధికారులు మురళి, బాలాజీ, స్థపతి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


HAPPY BIRTHDAY
జన్మదిన
శుభాకాంక్షలు
ఆత్మీయ పలకరింపుతో
అందరి హృదయాలలో స్థానం
సంపాదించుకున్న
మాకు అత్యంత ఆప్తులు
శ్రీ రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు...
Happy Birthday
RAMACHANDRA REDDY GARU
పి.మోహన్‌బాబు
తిరుచానూరు


మా ఆత్మీయ అన్నయ్యకు
జన్మదిన శుభాకాంక్షలు
చిన్న వయస్సులోనే తన అభిమానులను, మిత్రులను కష్టాలలో ఆదుకుంటూ...
వారి సమస్యలను పరిష్కరిస్తూ...
అనునిత్యం అందరికి అందుబాటులో ఉంటూ నిరాడంబరత,
ఆప్యాయతలకు మారుపేరుగా వుంటూ...
అందరి అభిమానాన్ని చూరగొన్న మా అన్నగారైన
కె.రామచంద్రారెడ్డి గారికి
నా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో పుట్టినరోజులు
జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ...
Happy Birthday
RAMACHANDRA REDDY GARU
ఆవుల శివరామ్ యాదవ్
తిరుచానూరు